## క్లుప్తంగా

### పైడితల్లికి వెండిహారం



అమ్మవారి మెడలో వెండి హారం వేస్తున్న కర్రోతు శివశంకర్, పార్వతి దంపతులు

**భోగాపురం:** మండలంలోని పోలిపల్లి గ్రామంలో కొలువైన పైడితల్లి అమ్మవారికి గ్రామానికి చెందిన కర్రోతు శివశంకర్, పార్వతి దంపతులు 49,925 రూపాయల విలువచేసే వెండి హారాన్ని బహూకరించారు. ఈ మేరకు అమ్మవారికి ఆ హారాన్ని బుధవారం అలంకరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కర్రోతు వెంకటరమణ, పతివాడ రామకృష్ణ, భక్తులు పాల్గొన్నారు.

### తీరంలో అప్రమత్తం..



చింతపల్లి సముద్రతీరం

**పూసపాటిరేగ:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని మత్స్యశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు . పూసపాటిరేగ, భోగాపురం మండలాల్లో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చింతపల్లి, తిప్పలవలస, బర్రిపేట, కోనాడ, పతివాడబర్రిపేట, తమ్మయ్యపాలెం, చేపలుకంచేరు, ముక్కాం, కొండ్రాజుపాలెం గ్రామాలలో మత్స్యకారులు వాతావరణంలో మార్పును గమనించి విలువైన బోట్లు , వలలు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మత్స్యకారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మత్స్యశాఖ అసిస్టెంట్ హైమ అవగాహన కల్పిస్తున్నారు.

### నిబంధనలు తప్పనిసరి



సతివాడ ఉన్నత పాఠశాలలో సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీఓ రామారావు

**నెల్లిమర్ల రూరల్:** ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని ఎంపీడీఓ రామారావు అన్నారు. మండలంలోని సతివాడ, రామతీర్థం, మల్యాడ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఎంసీసీ అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో సమస్యలు ఎదురైతే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### తూనిక యంత్రాలకు సీళ్లు



సీళ్లు తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ దామోదరనాయుడు

**నెల్లిమర్ల:** రేషన్ డిపోలు, ఎండీయూ తూనిక యంత్రాలకు లీగల్ మెట్రాలజీ అధికారులు సీళ్లు వేశారు. మండల కేంద్రంలో ప్రజా పంపిణీకి వినియోగించే రేషన్ డిపో, ఎండీయు వాహనాల తూనిక యంత్రాల ముద్రలను ఇన్‌స్పెక్టర్ ఎం. దామోదరనాయుడు బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా సీళ్లు వేసి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తంగా 42 రేషన్ డిపోలకు గాను 40 మంది, 20 ఎండీయూలకు 20 మంది హాజరై సీళ్లు వేయించుకున్నారన్నారు. తూకంలో తేడాలు ఇవ్వరాదని, తనిఖీ సమయంలో ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలని సూచించారు.

### 35 మంది గైర్హాజరు

**నెల్లిమర్ల:** మండలంలోని ఎనిమిది కేంద్రాల్లో బుధవారం జరిగిన పదో తరగతి ఇంగ్లిష్ పరీక్షకు 1432 మంది హాజరుకావాల్సి ఉండగా..35 మంది గైర్హాజరైనట్లు మండల విద్యాశాఖాధికారి యూఎస్ఎన్ మూర్తి తెలిపారు. సతివాడ మోడల్ స్కూల్, అలుగోలు, పారసాం, మొయిద, రామతీర్థం, ఎంజేపీ బీసీ రెసిడెన్సియల్, నెల్లిమర్ల ఉన్నత, బాలికోన్నత పాఠశాలల్లో పరీక్షలు జరుగుతున్నాయి.

### దరఖాస్తుల ఆహ్వానం

**బొండపల్లి:** మండలంలోని దేవుపల్లి కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఆరోతరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి కె.చంద్రకళ బుధవారం ఓ ప్రకటనలో కోరారు. విద్యార్థులు ఏప్రిల్ 11వ తేదీలోగా ఆన్‌లైన్‌లో కాని, నేరుగా కేజీబీవీలో కాని దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# గ్రామాలకు మహర్దశ..



దుప్పాడ ఇందిరమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న మురుగునీటి కాలువ



ముడిదాంలో నిర్మించిన కాలువ

**విజయనగరం రూరల్:** మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 2023 – 24 ఆర్థిక సంవత్సరానికి జెడ్పీ, మండల, గ్రామ పంచాయతీలకు మంజూరైన 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు, గ్రామ పంచాయతీల సాధారణ నిధులతో పలు గ్రామాల్లో రోడ్లు, మురుగునీటి కాలువలు నిర్మిస్తున్నా రు. మండలంలోని నారాయణపురం, బియ్యాలపేట, మలిచర్ల, చెల్లూరు, గొల్లలపేట, సారిక, కోరుకొండ, రాకోడు, జొన్నవలస, దుప్పాడ, కొండకరకాం , ద్వారపూడి, గుంకలాం గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న 22 గ్రామ పంచాయతీల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి. ముఖ్యంగా ఇందిరమ్మ కాలనీలు, శివారు ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లగా కలగా మిగిలిపోయిన మురుగునీటి కాలువల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన ప్రజలు, కాలనీల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# క్వారీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ



గ్రామస్తుల సమస్యలు వింటున్న జిల్లా రెవెన్యూ అధికారి అనిత

**భోగాపురం:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణంలో భాగంగా జీఎంఆర్ సంస్థ కొన్ని పనులను కాంట్రాక్ట్ ప్రతిపాదికన ఎల్అండ్‌టీ సంస్థకు అప్పగించింది. దీంతో ఎల్అండ్‌టీ సంస్థ రోడ్ మెటల్, బిల్డింగ్ స్టోన్ మైనింగ్ కోసం మండలంలోని కొంగవానిపాలెం రెవెన్యూ పరిధి రామచంద్రపేట గ్రామ సమీపంలో సర్వే నంబర్ 70-1, 70-2లో ఉన్న మూడు ఎకరాల స్థలంలో క్వారీ ఏర్పాటుకు పది సంవత్సరాల లీజుకు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. దీనిపై జిల్లా రెవెన్యూ అధికారి అనిత రామచంద్రపేటలో బుధవారం సమావేశం నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సమయంలో గ్రామానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు స్పందిస్తూ ఇప్పటికే తమ గ్రామానికి పక్కనే పలు క్వారీలు ఉన్నాయని, వాటి వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ముఖ్యంగా రాళ్లను తీసే క్రమంలో బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వల్ల ఇళ్ల పెచ్చులూడుతున్నాయని డీఆర్‌ఓ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే క్వారీ నుంచి వచ్చే దుమ్ము, ధూళి వల్ల తాగునీరు కలుషితమై రోగాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న క్వారీ యాజమానులు గతంలో తమకు ఉపాధి అవకాశాలు కల్పించి.. గ్రామానికి తాగునీరు రఫరా చేస్తామని, క్వారీ చుట్టూ మొక్కలు పెంచి గ్రామంలోకి ఎటువంటి దుమ్ము, ధూళి రాకుండా పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపడతామని చెప్పి ఇంతవరకు ఏమీ చేయలేదంటూ వాపోయారు. దీనిపై ఎల్అండ్‌టీ సంస్థ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివరామమూర్తి స్పందిస్తూ మా సంస్థ ముందు సేఫ్టీకి ప్రాధాన్యం ఇస్తుందని, ఎవరికి ఎటువంటి ఇబ్బందుల్లేకుండా పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచుతామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామస్తులకు నిత్యం తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. ముఖ్యంగా అత్యాధునిక టెక్నాలజీ సాయంతో బ్లాస్టింగ్ చేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు కలగవని చెప్పారు. క్వారీ నుంచి రాళ్లను విమానాశ్రయ భూముల్లోకి తీసుకుని పోయి ప్రత్యేకమైన మెషీన్ల ద్వారా క్రషర్ పనులు చేపడతామని, దీనివల్ల గ్రామంలోకి దుమ్ము, ధూళి రావన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి అనిత మాట్లాడుతూ.. పూర్తి నివేదికలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైయ్యేటట్లు మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ బీబ సరిత, భూగర్భ గనుల శాఖ డీడీ సూర్యచంద్రరావు, సీఐ రవికుమార్, తహసీల్దార్ శ్యామ్‌ప్రసాద్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా పనిచేయండి..



బూత్ కన్వీనర్లకు సిద్ధం కిట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి

**భోగాపురం:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్ గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు పని చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి సూచించారు. ఎన్నికలు ముగిసేవరకు ప్రజల్లోనే ఉండాలన్నారు. మండలంలోని రావాడ, పోలిపల్లి సచివాలయాల పరిధిలో గల బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో వేర్వేరుగా 'నేను సిద్ధం – నా బూత్ సిద్ధం' కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించాక పేద ప్రజలందరూ ఆర్థికంగా బాగుపడ్డారన్నారు. అవినీతికి తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారనే విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం బూత్ కన్వీనర్లకు కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు పడాల శ్రీనివాసరావు, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, సుందర హరీష్, సర్పంచ్‌లు అప్పురభుక్త పైడినాయుడు, కర్రోతు వెంకటరమణ, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

**పూసపాటిరేగ:** ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసకుంటామని ఎంపీడీఓ ఎం.రాధిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాలలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎటువంటి ఫ్లెక్సీలు గాని హోర్డింగ్‌లు గాని ఉండరాదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల విభాగం స్క్వాడ్‌కు సహకరించాలని కోరారు.

### అవగాహన



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సేఫ్టీ అధికారులు

**విజయనగరం క్రైమ్:** వివిధ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి వి. సోమేశ్వరరావు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో పలు సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బందికి వివిధ రకాల అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి బీవీ రామ్‌ప్రకాష్, స్థానిక అగ్నిమాపక అధికారులు ఎస్‌కే.మదీనా, ఎం.సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి..



వైఎస్సార్‌సీపీ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

**విజయనగరం:** సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా.. నగరాభివృద్ధి కొనసాగాలన్నా వైఎస్సార్‌సీపీతోనే సాధ్యపడుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగరంలోని కమ్మవీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జోనల్ పార్టీ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో తనను శాసనసభ్యుడిగా గెలిపించినట్లయితే సమస్యలులేని నగరంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా కేంద్రం పల్లెటూరు కన్నా హీనంగా ఉండేదని.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాల సరసన నిలిచిందన్నారు. సంక్షేమం కొనసాగాలంటే జగన్ మోహన్‌రెడ్డి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మేయర్ వి.విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయాయాదవ్, గుజ్జల నారాయణరావు, అల్లు చాణక్య, తదితరులు పాల్గొన్నారు.

# నోటి శుభ్రతపై అవగాహన కల్పించండి

- డీఎంహెచ్ఓ భాస్కరరావు



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

**విజయనగరం ఫోర్ట్:** నోటి శుభ్రతపై ఏఎన్ఎంలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ ఎస్.భాస్కరరావు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం వద్ద నోటి శుభ్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోజులో రెండుసార్లు బ్రష్ చేయాలన్నారు. వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి నోటి క్యాన్సర్లను వీలైనంత త్వరగా గుర్తించాలని సూచించారు. పొగాకు ఉత్పత్తులు తినడం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీడీ పీఓ డాక్టర్ పి.రవికుమార్, డెమో చిన్నతల్లి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచాం

- అభివృద్ధి, సంక్షేమానికి సీఎం జగన్ సమప్రాధాన్యం ఇచ్చారు
- రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌ను సీఎంను చేయాలి
- టీడీపీ వారు డబ్బు సంచులు పట్టుకుని వస్తారట..!
- మార్కెట్‌లో వస్తువులు కొన్నట్లు ప్రజలను కొంటారట
- ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



రామలింగాపురంలో మాట్లాడుతున్న మంత్రి బొత్స సత్యనారాయణ

**చీపురుపల్లి:** ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి, మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన సాగించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేయాల ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రజలను కోరారు. మండలంలోని రామలింగాపురం, పుర్రేయవలస గ్రామాల్లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక లు వస్తే టీడీపీ వారు చేసే విన్యాసాలు నవ్వుతెప్పిస్తాయని అ న్నారు. టీడీపీ వారికి పోటీ చేసేందుకు అభ్యర్థులు దొరక్క, డబ్బు సంచులు పట్టుకుని ఉన్న వారిని జిల్లాకు పంపిస్తున్నారని, ఇక్కడి ప్రజలను మార్కెట్‌లో వస్తువులు కొనేమాదిరిగా కొనుగోలుచేస్తారట, చీపురుపల్లి నియోజకవర్గ ప్రజలేమైనా అమాయకులా వారిని కొనుగోలు చేయడానికి అని మంత్రి బొత్స ప్రశ్నించారు. పోనీ ఇక్కడికి వచ్చే వారేమైనా స్వాతంత్య్ర సమరయోధులా వారిని ఆదరించడానికి..? ప్రజలు చా లా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమకు ప్రజలు ఇచ్చిన ఓట్లతో పొందిన పదవులను ప్రజల కోస మే వినియోగించామన్నారు. గతంలో కూడా చంద్రబాబు ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఇక్కడ కొంతమంది పని చేశారని, అప్పటికి ఇప్పటికీ తేడాను గమనించాలన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించా మని, ప్రతీ గ్రామంలో అభివృద్ధి చేశామన్నారు. రామలింగాపురంలోనే అయిదేళ్లలో రూ.8కోట్లు సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు ప్రభుత్వం అందించిందన్నారు. రాష్ట్రంలో దళారీ వ్యవస్థ, మధ్యవర్తులు, లంచాలు లేకుండా పథకాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నాడు–నేడులో భాగంగా కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్ది ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశపెట్టి, మన విద్యార్థులు పోటీ ప్రపంచంలో నిలబడే విధంగా సీఎం జగన్ విద్యా వ్యవస్థను మార్చారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య ఖర్చుల పరిమితి గతంలో రూ.5 లక్షల వర కు మాత్రమే ఉండేదని, నేడు ఆవ్యయాన్ని రూ.25 లక్షలకు సీఎం జగన్ పెంచారన్నారు. ఊరికి, ప్రజలకు మేలు జరిగిందనిపిస్తేనే తమకు మద్దతు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఉన్న ఇతర పార్టీ సానుభూ తిపరులు సైతం ఆలోచన చేసి మంచి చేసిని ప్రభుత్వానికి అవకాశం కల్పించాలన్నారు. ఎమ్మెల్యేగా తనకు ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్య ర్థించారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో చంద్రబా బు 600 హామీలు ఇచ్చి మోసం చేసి మళ్లీ ఇప్పుడు ఆరు గ్యారెంటీలు అంటూ వస్తున్నాడని గ్రామాల్లోకి వచ్చే టీడీపీ నాయకులను నిల దీయాలని ప్రజలకు సూచించారు. చీపురుపల్లి ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి వంద పడకల స్థాయికి పెంచామని చెప్పారు.



టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి బొత్స, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



మంత్రి బొత్స, ఎంపీ బెల్లానకు హారతి పట్టి స్వాగతం పలుకుతున్న మహిళలు

### 20 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

రామలింగాపురం గ్రామంలో సుదీర్ఘకాలంగా టీడీపీలో ఉన్న గొర్లె రాఘవ, గొర్లె సూరప్పలనాయుడు తదితర 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి మంత్రి బొత్స సత్యనారాయణ, ఎంపీ బెల్లాన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఎంపీపీ ఇప్పిలి వెంకటనర సమ్మ, ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బొత్స సందీప్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మీసాల వరహాలనాయుడు, దన్నాన జనార్దనరావు, బెల్లాన త్రినాథరావు, గ్రామ సర్పంచ్ ఇప్పిలి నారాయణమ్మ, ఇప్పిలి రాము తదితరులు పాల్గొన్నారు.

# జనం నోట జగన్నినాదం

- గడప గడపకూ పథకాలు అందించాం
- జనం కోసం నిలబడిన సీఎం జగన్‌ను ఆశీర్వదించండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి



ఆలుగుబిల్లి గ్రామంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



ఆలుగుబిల్లిలో గ్రామదేవతకు పూజలు చేయిస్తున్న మహిళలు, ఎమ్మెల్యే కడుబండి

**శృంగవరపుకోట:** 'జగనన్న రావాలి... శ్రీనన్న కావాలి..జయహో జగన్..ఫ్యాన్ గుర్తుకే మన ఓటు' అన్న నినాదాలు మండలం లోని ఆలుగుబిల్లి, చామలాపల్లి గ్రామాల్లో మిన్నంటాయి. బుధవారం రాత్రి ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మహిళలు ఎమ్మెల్యేకు కుంకుమ దిద్ది, హారతులిచ్చారు. గ్రామదేవతల ఆలయాల్లో ఎమ్మెల్యేతో పూజలు చేయించారు. ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ అయిదేళ్ల పాలనలో ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు అందాయని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజలవద్దకే పాలన తీసుకు వచ్చారని చెప్పారు. జనం కోసం నిలబడిన జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమం కొనసాగుతుందన్నారు. ఎస్.కోట ఎమ్మెల్యేగా తనకు, విశాఖప ట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో స్టేట్‌ఫోక్ అకాడమీ డైరెక్టర్ వి.రాంబాబు, వైస్ ఎంపీపీ పి.వి.రమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, సర్పంచ్‌లు జుత్తాడ సూర్యారావు, బోని ఈశ్వరమ్మ, కె.వెంకటరావు, మోడి కాశీవిశ్వనాథం, బీల వెంకటరావు, ఆర్.సత్యం, జగన్నాథం, జుత్తాడ పెదసూర్యారావు, డి.కోటరావు, జేసీఎస్ ఇన్‌చార్జి వి.సతీష్, నాయకులు వసి బంగారునాయుడు, ఆర్.అనంత్, గణేష్, మోపాడ ఈశ్వర అప్పలనాయుడు, మోపాడ కోటి పాల్గొన్నారు.

# వేడుకగా సామూహిక ఉపనయనాలు

**విజయనగరం టౌన్:** పట్టణంలోని ఎన్‌సీఎస్ థియేటర్ వెనుక ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో 29 మంది వటువులకు సామూహిక ఉపనయనాలను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా బ్రాహ్మణ, అర్చక పురోహిత సంఘ అధ్యక్షుడు భమిడిపాటి రామ్‌కుమార్ శర్మ ఉచితంగా ఉపనయనాలు చేపట్టారు. దీంతో పలువురు ఆయన్ను అభినందించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ, అర్చక పురోహితులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**బొండపల్లి:** గర్భిణులు, బాలింతలు, చిన్నారులతో పాటు కౌమార బాలికలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు తప్పని సరిగా పౌష్టికా హారంపై తీసుకోవాలని విజయనగరం జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-2 పీఓ బొత్స ధర్మారావు సూ చించారు. మండలంలోని గొట్లాం గ్రామంలో జేఎన్‌టీయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో రెండో రోజు బుధవారం ఎన్ఎస్ఎస్ శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం-5లో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులు,బాలింతలతో పాటు బరువు తక్కువ పిల్ల లు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు జె.సత్యసాయి, సాకేత్, జె.సుమతి, పి.ప్రగతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా సీతారాముల కల్యాణం



వేపాడ: జాకేరులో సారె తీసుకెళ్తున్న భక్తులు

**వేపాడ:** జాకేరు గ్రామంలో రామాలయ వార్షికోత్సవం సందర్భంగా సర్పంచ్ బుద్దా చిన్నమ్ములు, అప్పలనాయుడు దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా సర్పంచ్ ఇంటి నుంచి సీతమ్మతల్లికి 108 రకాల స్వీట్లు, పండ్లతో ఊరే గింపుగా సారె తీసుకువెళ్లారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మహిళ కోలాటం ఆకట్టుకుంది. నెల్లిమర్ల దుర్గా పీఠాధిపతి శ్రావణ చైతన్యానంద స్వామి (చిన్నస్వామి) ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ఆలయం వద్ద మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

### వేణుగోపాలస్వామి కల్యాణం



జామి: పుష్పగిరిలో పూజలందుకుంటున్న సత్యభామ,రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి

**జామి:** మండలంలోని పుష్పగిరి గ్రామంలోని పురాతన వేణుగోపాలస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్స వం వేద పండితుల ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.